క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దుమ్ముగూడెం: ప్రజలు వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని యంసిహెచ్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రేపాక చైతన్య సూచించారు. గురువారం మండలంలోని పర్ణశాల ప్రాథమిక ఆరోగ్యం పరిధిలోని చిన్న బండిరేవు గ్రామంలో ఇంటింటి సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలింతరాలుకి తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. అనంతరం ఇంటింటి సర్వే, యంటీలార్వా ఆపరేటింగ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీరు నిల్వ ఉన్న దగ్గర ఆయిల్ బాల్స్ వేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ రేణుకారెడ్డి, వైద్య సిబ్బంది వెంకటనర్సమ్మ, నాగేశ్వరావు, కృపారాణి పాల్గొన్నారు.

వైద్యశిబిరం

మణుగూరురూరల్: మండల పరిధిలోని విప్పలసింగారం గ్రామంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో వైద్యసిబ్బంది గ్రామస్తులకు పలు రకాల వైద్యపరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. వీరిలో పలువురి జ్వరపీడితుల రక్తనమూనాలను సేకరించారు. అలాగే బీపీ, షుగర్ పరీక్షలు చేసి బాధితులకు మందులను అందజేశారు. అనంతరం గ్రామస్తుల ఇళ్లను సందర్శించి పరిసరాలను పరిశీలించారు. పరిశుభ్రత పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, ఎంఎల్‌హెచ్‌పీ వెంకటలక్ష్మి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో మరమ్మతులు

కరకగూడెం: మండలంలోని రఘునాథపాలెం గ్రామంలోని బ్రిడ్జి వద్ద గల రహదారి గతేడాది కురిసిన భారీ వర్షాలకు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మరమ్మతుకు నిధులు కేటాయించి పనులను ప్రారంభించాలని అధికారులు ఆదేశించారు. ఈ మేరకు గురువారం పంచాయత్ రాజ్ మణుగూరు సబ్ డివిజన్ డీఈ బి.రామనాథం సదరు ప్రాంతాన్ని సందర్శించి ట్రాక్టర్ల ద్వారా గ్రావెల్ తోలకాలు చేపట్టారు. కోతకు గురైన రహదారి గుంతలను పూడ్చారు.

మొక్కలను సంరక్షించాలి

మణుగూరురూరల్: మొక్కల సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత అని మణుగూరు ఎంఈఓ వీరస్వామి అన్నారు. మండలంలోని కూనవరం గ్రామపంచాయతీలోని మండల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం వన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ వీరస్వామి హాజరై విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌కె.మీరాహుస్సేన్, పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఉపాధ్యాయులు సారయ్య, రుక్మిణి, అనిత, కవిత, రేగా జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంటౌన్: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన కార్యక్రమానికి గురువారం బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన రమనేని ప్రవీణ్ రూ.50 వేల అధికారులు స్వామివారి ప్రసాదంతోపాటు జ్ఞాపికను వారికి అందజేశారు.

ప్రయోజనకరంగా ఉండాలి

ములకలపల్లి: రుణమాఫీ పథకాన్ని రైతులకు ప్రయోజనకరంగా సవరించాలని తెలంగాణా రైతుసంఘం జిల్లా కార్యదర్శి నరాటి రమేశ్ ఓ ప్రకటనలో కోరారు. రేషన్ కార్డు ఆధారంగా కుటుంబంలో ఒక్కరినే పథకానికి ఎంపిక చేయడం సరికాదని అన్నారు.

బస్ షెల్టర్ నిర్మించాలి

మణుగూరురూరల్: మున్సిపాలిటీలోని పట్టణ ప్రధాన రహదారి అంబేడ్కర్ సెంటర్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ నిర్మించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి సుధాకర్ విజ్ఞప్తి చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సోందె కుటుంబ రావు, తోట రమేష్, ఎస్‌వి నాయుడు, జక్కుల రాజబాబు, కొత్తపల్లి సీతారాములు, చింతల దశరథం, కన్నెబోయిన ప్రసాద్, రాములు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

దమ్మపేట: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్ల కోసం మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలను అమలు చేయాలని, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. గురువారం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ.. మండలంలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ గోడకు ఆశా వర్కర్లు వినతి పత్రం అంటించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడారు. సునీత, శారద, శ్రీలత, భాగ్యమ్మ, విజయ పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

ములకలపల్లి: ఏఐటీయూసీ మండల ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలని సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్, యూసఫ్ పిలుపునిచ్చారు. ములకలపల్లిలో ఈనెల 22వ తేదీన నిర్వహించనున్నట్లు ఓ ప్రకటనలో కోరారు.

రోజంతా కుండపోత..

జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం వర్షం భారీ స్థాయిలో కురిసింది. అశ్వారావుపేటలో 91.0 మిల్లీ మీటర్ల వర్షపాతంతో జిల్లాలోనే అత్యధిక వర్షపాతంగా నమోదైంది. వానలు ఎదుర్కొన్న దాదాపు అన్ని ప్రాంతాల్లో రోడ్లపై వర్షపునీరు నిండి రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాగులు, వంకలు ఉప్పొంగి చప్టాలపై ప్రవహించాయి. దీంతో కొన్ని చోట్ల గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఇళ్లమధ్యలో వర్షపు నీరు చేరింది. పొలాల్లో వరద పారింది. వృక్షాలు, స్తంభాలు నేలకొరిగాయి. డైవర్షన్ రోడ్లు కొట్టుకుపోయాయి.

– సాక్షి నెట్‌వర్క్


అశ్వారావుపేటరూరల్: షిరిడీ సాయినగర్‌లో ఇళ్ల మధ్య పోటెత్తిన వరద నీరు


అశ్వారావుపేటరూరల్: నారాయణపురం-బచ్చువారిగూడెం మార్గంలో..


బూర్గంపాడు: పులితేరు వద్ద పంటచేలలో ప్రవహిస్తున్న వరద


భద్రాచలం: ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్


చంద్రుగొండ: జెడ్పీ పాఠశాల ప్రాంగణంలో నిలిచిన వర్షపు నీరు


అశ్వారావుపేటరూరల్: ప్రధాన రహదారిపై విరిగిపడిన ఏళ్ల నాటి మర్రి చెట్టు


భద్రాచలంటౌన్: పట్టణంలోని ఓ కాలనీలో రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు


భద్రాచలం: స్లూయిజ్‌ల లీకేజీతో రామాలయం రామదాసు విగ్రహం వద్దకు చేరుకున్న నీరు


ములకలపల్లి: కోతకు గురైన డైవర్షన్ రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు


దమ్మపేటలో రహదారిపైకి చేరిన వరద


అన్నపురెడ్డిపల్లి: రోడ్డుపైకి చేరిన వరద నీటిని పరిశీలిస్తున్న డీఎస్పీ అబ్దుల్ రెహమాన్


గుండాల: ఉధృతంగా పొంగుతున్న కిన్నెరసాని వాగు


తుమ్మలచెరువు-వెంకటాపురం గ్రామాల మధ్య రహదారి గుండా ప్రవహిస్తున్న లోతువాగు

గ్రామ సభ వాయిదా

భద్రాచలంఅర్బన్: భద్రాచలం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించాల్సిన గ్రామ సభ తాత్కాలికంగా వాయిదా పడింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఆర్డీఓ దామోదర్ సమక్షంగా డీఎల్‌పీఓ సుధీర్ గ్రామ సభను ప్రారంభించారు. సభకు సంబంధించి కోరం సభ్యులకు, ప్రజలకు పూర్తి సమాచారం లేదని, పాల్గొన్నవారిలో స్థానికేతరులు కూడా ఉన్నారని ప్రతిపక్షలవారు వాదనను వినిపించారు. దీంతో గ్రామ సభలో పాల్గొన్న కోరం సభ్యుల వివరాలు సేకరించాల్సిందిగా సదరు గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రావును ఆర్డీఓ దమోదర్, డీఎల్‌పీఓ సుధీర్‌లు ఆదేశించారు. లెక్కించిన శ్రీనివాస్.. సభకు సరిపడా కోరం (400 మంది సభ్యులు) లేదని తేల్చారు. దీంతో సభను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నామని, తదుపరి గ్రామసభ నిర్వహణ తేదీని ప్రకిస్తామని అధికారులు స్పష్టం చేశారు. కాగా, కొందరు కావాలనే కొంత మంది ఇలా గ్రామ సభను వాయిదా వేయించాలనే దురుద్దేశంతో కోరం వివాదాన్ని ముందుకు తీసుకొచ్చారన్నది స్థానికంగా వినిపిస్తున్న విమర్శ.

బీఆర్‌ఎస్ నాయకుల వినతి

భద్రాచలం పట్టణంలో ఉన్న అన్ని కాలనీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ తరఫున ఆకోజు సునీల్, ప్రదీప్, సూరిబాబు, శ్రీనివాస్‌లు గురువారం భద్రాచలం ఆర్డీఓ దమోదర్‌ను కోరారు. ఈ మేరకు సభ అనంతరం ఆయనకు వినతిపత్రం అందించారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో భద్రాచలం, చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన వీవోఏలు, ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంకట్రావుకి వీవోఏలు, ఆశా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి సమస్యలను ఓ వినతిపత్రంలో పొందుపరిచి ఎమ్మెల్యేకు అందించారు. అనంతరం స్పందించిన ఎమ్మెల్యే వెంకట్రావు.. రానున్న అసెంబ్లీ సమావేశాలలో వీవోఏ, ఆశా కార్యకర్తల సమస్యలను ప్రస్తావించి, సమస్యలను పరిష్కరించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం సీఐటీయు పట్టణ కన్వీనర్ ఎంబీ నర్సారెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వీవోఏల జిల్లా ట్రెజరర్ చంద్రలీల, భద్రాచలం అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, చర్ల అధ్యక్ష, కార్యదర్శులు అనురాధ, మీన, ఆశ బాధ్యులు అలివేలు, వెంకట నరసమ్మ, సీఐటీయూ నాయకులు లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మృతులకు ఎమ్మెల్యే నివాళి

దమ్మపేట: పిడుగుపాటుతో మృతి చెందిన జమేదారుబంజర గ్రామంలోని అన్నదమ్ములు బొర్రా చందు(14), సిద్దు(11) మృతదేహాలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నివాళులర్పించారు. తల్లితండ్రులను ఓదార్చారు. కాంగ్రెస్ నాయకులు కేవీ సత్యనారాయణ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే..

చందు, సిద్దు మృతదేహాలకు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పూలతో నివాళులర్పించారు. వారి తల్లితండ్రులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్‌ఎస్ నాయకులు దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా, యేసుబాబు, శ్రీను పాల్గొన్నారు.

అమ్మ మాట- అంగన్‌వాడీ బాట

మణుగూరురూరల్: మండల పరిధిలోని రామానుజవరం గ్రామపంచాయితీలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ ఆధ్వర్యంలో గురువారం అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాల ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పద్మ మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, అంగన్‌వాడీ టీచర్లు కౌసల్య, సరస్వతి, కమల, వెంకటరమణ, సుజాత, ఏఎన్‌ఎంలు కనకదుర్గ, శ్రావణి,ఆశ, సునీత, పాఠశాల హెచ్‌ఎం రాజేందర్, అచ్చయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలు తప్పనిసరి

కరకగూడెం: ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని కరకగూడెం ప్రాథమిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కారం మధు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన గురువారం పడిగాపురం, చింతల గుంపు గ్రామాల్లో పర్యటించి వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామస్తులను పరీక్షించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఆరోగ్య సహాయకులు కృష్ణ, ఏఎన్‌ఎం నాగరత్న, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్ ఎదుట 22న ధర్నా

చర్ల: మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 22న చర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నా కార్యక్రమానికి మండలంలోని అన్నీ గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన ధర్నాకు సంబంధించిన కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా మాట్లాడారు. నాయకులు చెన్నం మోహనరావు, పున్నారావు, ఎస్‌కె మహమూద, కుమారి, సుశీల, నాగమణి, ప్రశాంతి, జానకమ్మ, లక్ష్మి, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

ఆషాడం బోనాలు

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీలోని శ్రీముత్యాలమ్మ అమ్మవారి ఆషాడమాస బోనాలు సమర్పించే వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. భక్తులు రకరకాల పిండి వంటలు, పూలు పండ్లు, గాజులు, పసుపు కుంకుమలను భోనంగా అమ్మవారికి సమర్పించారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్ నాశనం



భద్రాచలంఅర్బన్: ర్యాలీలో పాల్గొన్న ఏఎస్పీ అంకిత్ కుమార్, తదితరులు

భద్రాచలంఅర్బన్: మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్ నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఏఎస్పీ అంకిత్ కుమార్ సంక్వార్ అన్నారు. మాదక ద్రవ్యాలు నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో భాగంగా గురువారం పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి అంబేడ్కర్ సెంటర్ వరకు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు సరఫరా చేసేవారి ఆట కట్టించడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నామని, అక్రమ రవాణా చేసే వారి వివరాలు తెలిస్తే స్థానిక పోలీస్ అధికారులకు లేదా 8712682106 నంబర్‌తో స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం రివార్డు అందిస్తుందని ఏఎస్పీ అంకిత్ కుమార్ తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ తిరుపతి, టౌన్ సీఐ సంజీవ రావు, టౌన్ ఎస్సైలు మధుప్రసాద్, విజయలక్ష్మి, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మణుగూరురూరల్: సైబర్ నేరాలు, నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలని, కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మణగూరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, కొత్తచట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు డీఎస్పీ రవీంధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వాహనాలను మితిమీరిన వేగంతో, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ నడపకూడదని సూచించారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను చీకటిమయం చేసుకోవద్దన్నారు. నేటి ఆధునిక సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువైపోతున్నాయని, ఈజీ మనీకి అలవాటు పడి ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మణుగూరు ఎస్సైలు మేడ ప్రసాద్, రంజిత్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని ప్రజలు మాదకద్రవ్యాలు విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సైలు వెంకటప్పయ్య, గణేష్‌లు హెచ్చరించారు. గురువారం దుమ్ముగూడెం పోలీస్ ఆధ్వర్యంలో ప్రజలు,యువతకు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంజాయి, గుట్కాలు, మత్తుపదార్థాలు విక్రయించే, చలామణి అయ్యే ప్రాంతాల సమాచారం తెలిసినప్పుడు పోలీసులకు తెలియజేయాలని సూచించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేష్, రమేష్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ములకలపల్లి: యువత గంజాయి వంటి మాదకద్రవ్యాల జోలికి పోవద్దని పాల్వంచ డీఎస్పీ సతీశ్ సూచించారు. ములకలపల్లిలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్న డీఎస్పీ మాట్లాడారు. చాలామంది యువకులు అమాయతకత్వంతో గంజాయి సేవించడానికి అలవాటై, చివరకు వ్యసనంగా మారి జీవితాలు సర్వనాశనం చేసుకుంటున్నారని అన్నారు. పాల్వంచ సీఐ ప్రవీణ్‌కుమార్, ఏఎస్సై పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల నియంత్రణపై కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్‌రెహమాన్ అవగాహన కల్పించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

జాతీయ స్థాయిలో విద్యార్థిని ప్రతిభ

భద్రాచలంటౌన్: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థిని అక్షయ భవాని చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తోంది. ఈ నెల 14న విశాఖపట్నంలో జరిగిన సౌత్ ఇండియన్ కరాటే చాంపియన్ షిప్-2024 పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించింది. గురువారం విద్యార్థినిని పాఠశాల హెచ్‌ఎమ్ టీ.రమ, ఉపాధ్యాయులు అభినందించారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ పూర్తి

భద్రాచలంఅర్బన్: నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరీ స్కూల్‌లుగా తీర్చిదిద్దడానికి గాను అంగన్‌వాడీ టీచర్లకు గడిచిన మూడు రోజులుగా పట్టణంలో మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ ఇచ్చినట్లు దుమ్ముగూడెం ప్రాజెక్టు సీడీపీవో నవ్యశ్రీ అన్నారు. గురువారం శిక్షణ తరగతుల చివరి రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీడీపీఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భద్రాచలం మండలానికి చెందిన 37 మంది అంగన్వాడీ టీచర్లకు 3 రోజులు పాటు శిక్షణ ఇచ్చామని, త్వరలోనే ప్రీస్కూల్ పిల్లలకు యూనిఫామ్ కూడా అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇంటి తాళం పగులగొట్టి చోరీ

మణుగూరు టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంటలో ఇంటికి వేసి ఉన్న తాళం పగులగొట్టి బంగారం, వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లగా పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బాపనకుంటకు చెందిన వేంపల్లి పుష్పలత ఇంటికి ఈ నెల 13న తాళం వేసి తన కోడలు డెలివరీ నిమిత్తం హైదరాబాద్ వెళ్లింది. ఈ నెల 17న తిరిగి రాగా, ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. లోపలకు వెళ్లి పరిశీలించగా తులం బంగారం, 30 తులాల వెండి ఆభరణాలు అపహరణకు గురైనట్లు గుర్తించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఎస్ఐ మేడ ప్రసాద్ సంఘటనా స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భక్తులకు అన్నదానం

మణుగూరురూరల్: మండలంలోని సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయిబాబా ఆలయంలో మండలానికి చెందిన సింహాద్రి కిరణ్-భాగ్యలక్ష్మి దంపతులు వారి కుమారుడు హావిష్ నాగసాయి మణికంఠ పుట్టినరోజు సందర్భంగా సాయిబాబాను దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాతలను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు దోసపాటి నాగేశ్వరరావు, సీహెచ్ బాలకేశవరావు, అర్చకులు పవన్ కుమార్ వర్మ, గుమస్తా వెంకన్న, సాయి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

రుణ మాఫీ సంబురం

రాష్ట్ర ప్రభుత్వం రైతుల బ్యాంకు రుణాలు రూ.లక్షలోపు మాఫీ ప్రకటించడంతో పలు ప్రాంతాల్లో అధికారికంగా వేడుకలు జరిగాయి. ఆయా చోట్ల అధికారులు, కాంగ్రెస్ నాయకుల నేతృత్వంలో రైతువేధికలు, ఇతర ప్రాంతాల్లో వేడుకలు నిర్వహించగా.. ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వీడియో కన్ఫరెన్స్‌లో సీఎం ప్రసంగాన్ని వీక్షించారు.


దుమ్ముగూడెం: వీడియో కాన్ఫరెన్స్ వీక్షిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్


మణుగూరుటౌన్: కార్యకర్తలతో నృత్యాలు చేస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

దుమ్ముగూడెం: నర్సాపురం రైతు వేదికలో నిర్వహించిన సంబురాల కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఎంపీపీ రేసు లక్ష్మీ, ఏడీఏ సుధాకర్‌రావు, ఎంపీడీఓ ముత్యాలరావు, ఏఓ నవీన్‌కుమార్, ఏఈఓలు బాలాజీ, ప్రవీణ్, హసీనా, వినీల, సాహిత్య, కాంగ్రెస్ నాయకులు బత్తుల శోభన్‌బాబు, తెల్లం హరికృష్ణ, కోడిచంటి తదితరులు పాల్గొన్నారు.

పినపాక: పినపాక మండల రైతు వేదికలో కార్యక్రమం ఏర్పాటు చేయగా.. ఎమ్మెల్యే పాయం పాల్గొని మాట్లాడారు. తహసీల్దార్ సూర్యనారాయణ, ఏడీఏ తాతారావు, ఏఓ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ ఏఈ కావ్య, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు రామనాథం, రైతులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మణుగూరుటౌన్: ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ కాటబోయిన నాగేశ్వరరావు, మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, శివ సైదులు, గాండ్ల సురేశ్, కూచిపూడి బాబు, కొర్సా ఆనంద్, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధు, ఐఎన్‌టీయూసీ నేతలు కృష్ణంరాజు గట్టయ్య, పెనుగొండ సాంబశివరావు, కుర్రం రవి, చింతల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు: బూర్గంపాడు రైతువేదికలో సంబురాలు చేసుకోగా.. వ్యవసాయశాఖ అధికారులతో పాటు రైతులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పినపాక నియోజకవర్గంలో మొత్తం 7,852మంది రైతులకు మొదటివిడతగా రుణమాఫీ అయినట్లు అధికారులు తెలిపారు.

ములకలపల్లి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి, మండల వ్యవసాయాధికారిణి కరుణామయి నేతృత్వంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైతు వేదికలో కార్యక్రమంలో ఏర్పాటు చేశారు. ఎంపీటీసీలు తాటి తులసి, సున్నం సునిత, మాజీ సర్పంచ్ కారం సుధీర్, మాజీ సొసైటీ అధ్యక్షుడు కరుటూరి కృష్ణ, గాడి తిరుపతిరెడ్డి, ఖాదర్‌బాబా, శనగపాటి రవి, సురభి రాజేశ్, మిరియాల అవినాశ్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. ఎంపీపీ బాణోత్ పార్వతి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, ఉప్పతల ఏడుకొండలు, కేశబోయిన నర్సింహారావు, బొర్రా సురేష్, గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: స్థానిక వ్యవసాయ శాఖ, బ్యాంకుల అధికారులు, రైతులు వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. కార్యక్రమంలో సీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, ఏఓ అనిల్‌కుమార్, ఏఈఓ జ్యోతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: స్థానిక రైతువేదికలలో నిర్వహించిన సంబరాల్లో ఏఓ అనూష, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ, నాయకులు వేముల రమణ, పర్సా వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చర్ల: కార్యక్రమంలో ఎంపీపీ కోదండరామయ్య, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ ఈదయ్య, మండల వ్యవసాయశాఖాదికారి పి.శివరాంప్రసాద్, అభ్యుదయ రైతులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

గుండాల: వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ ఆధ్వర్యంలో గుండాల, ఆళ్లపల్లి మండలాల్లోని రైతు వేదిక వద్ద సంబురాలు నిర్వహించారు. ఏఈఓ బాలరాజు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కరకగూడెం: మండలంలోని నిర్వహించిన కార్యక్రమంలో ఏఓ ఛటర్జీ, విద్యుత్ శాఖ ఏఈ నరేందర్ రెడ్డి, ఏఈఓలు అనిల్ కుమార్, ప్రశాంత్, జెడ్పీటీసీ సభ్యులు కొమరం కాంతారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

అశ్వాపురం: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మల్లెలమడుగు రైతువేదికలో సంబురాలు నిర్వహించగా.. డీసీసీబీ డైరెక్టర్ తుక్కాని బ్రహ్మయ్య, ఎంపీపీ ముత్తినేని సుజాత పాల్గొని మాట్లాడారు. నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే.ఖదీర్, ఏఓ సాయిశంతన్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, రైతులు పాల్గొన్నారు.